## కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే తనయుడు డా. ఆదిత్య



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 9**

పల్నాడు జిల్లా నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు తనయుడు డా. చదలవాడ ఆదిత్య తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తను లింగంగుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్త ఆనంద్‌ను డా. ఆదిత్య ప్రత్యక్షంగా వెళ్లి పరామర్శించారు. ఆనంద్ ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అతనికి ధైర్యాన్ని నూరిపోసారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తల పట్ల చూపుతున్న సానుభూతి, సేవా దృక్పథం ప్రతి నేతలో ఉండాలని నాయకత్వం పేర్కొంది. ఈ కార్యక్రమంలో టిడిపి యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మిత్రుల కోసం అను ఫ్రెండ్స్ గ్రూప్



**పెన్ పవర్, గుంటూరు, జూలై. 9**

జులై 13 వ తేదీ ఆదివారం గుంటూరు లోని అమరావతి రోడ్డులో ఆలా హాస్పిటల్ పక్కన ఉన్నటు వంటి తన్విక ఫంక్షన్ హాల్లో జరుగు సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి అనేక మంది సోషల్ మీడియా మిత్రులు కలుసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం అను ఫ్రెండ్స్ గ్రూప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పట్టణ పశ్చిమనియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి మా ఆహ్వానాన్ని మన్నించి ఆ రోజు హాజరవుతారు. అని గ్రూపు నిర్వాహకురాలు అను వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తిగల వారు ముందుగా ఈ నెంబర్ నీ సంప్రదించండి 7013654273.

## అక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని, లేని పక్షంలో మున్సిపాలిటీ స్వయంగా తొలగిస్తారు

### రోడ్లపైకి వచ్చే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటాం జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతాం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు హెచ్చరిక



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 09:**

పట్టణంలో అక్రమణలకు గురైన రోడ్లు, ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రమాదాలపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మీడియాకు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట సర్కిల్ నుంచి నరసరావుపేటకు వెళ్లే దారిలో, టిడ్కో, పసుమరు ప్రాంతాలలో ఇళ్లు కేటాయించినప్పటికీ, ప్రజలు గుడిసెలు వేసుకుని రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. అడ్డరోడ్డు సెంటర్లోనే కోటప్పుకొండ రోడ్డులో షాపులు, కేబీ రోడ్డు, నరసరావుపేట సర్కిల్ నుంచి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వైపు వెళ్లే రోడ్లలో కూడా ఆక్రమణలు అధికంగా ఉన్నాయని, దీని వల్ల ట్రాఫిక్ అంతరాయాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనేకసార్లుఆక్రమణలుతొలగించినప్పటికీ, వ్యాపారస్తులు తిరిగి రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నారని శ్రీహరి బాబు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులు త్వరలో రోడ్లపై మార్కింగ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మార్కింగ్ దాటి రోడ్లపైకి వచ్చే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతామని ఆయన హెచ్చరించారు.ట్రాఫిక్ సమస్యలు లేకుండా, పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని, లేని పక్షంలో మున్సిపాలిటీ స్వయంగా తొలగించి, అందుకు అయ్యే ఖర్చులను అక్రమణదారుల నుంచి వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన నోటీసులు రెండు మూడు రోజుల్లో సర్వ్ చేయబడతాయని ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, సజావుగా కార్యకలాపాలు సాగించడానికి ప్రజలు, పోలీసులు సహకరించాలని ఆయన కోరారు.

# కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

### వేటపాలెం లో జరిగిన సార్వత్రిక సమ్మె సందర్భంగా నినదించిన కార్మికులు.





**వేటపాలెం , పెన్ పవర్, జులై 09**

కార్మిక హక్కులను కాలరాసి యజమానులకు కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని రాష్ట్ర సిఐటియు నాయకులు కే శ్రీనివాసరావు జిల్లా నాయకులు ఎన్ బాబురావు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వేటపాలెం మండల పరిధిలోని అన్నీ గ్రామ పంచాయతీ కార్మికులు ఉదయం 5గం లకే విధులు బహిస్కరించి నిరసన తెలిపారు. అనంతరం వేటపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి వందలాది కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చిన్న బజార్ సెంటర్ మీదుగా రావూరి రోడ్డు, గడియార స్తంభం సెంటర్, రామన్న పేటల మీదుగా మండల ప్రజా పరిషత్ ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కార్మికులు నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని, కనీస వేతనాలు, ఇతర చట్టభద్ద సౌకర్యాలు కల్పించాలని, స్కీమ్ వర్కర్లను, పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలి అని నిన్నదించారు. సందర్భంగా నాయకులు శ్రీనివాసరావు బాబురావులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెచ్చిన లేబర్ కోడ్స్ అమలుకి రాస్ట్రాం ప్రయోగ శాలగా మారింది అని అన్నారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా కనీస వేతనాలాకోసం, షెడ్యూల్ పరిశ్రమాలిలో వేతనాల సవరణ కోసం, ఇతర చట్టభద్ద సౌకర్యాలు కోసం పోరాడుతుంటే వారిసమస్యలు పట్టించికోకుండా జులై నెలలో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో లేబర్ కొడ్స్ అమలు లో భాగంగా 10గంటలు పనిదినాన్ని ఆమోదించడం, రాత్రి షిఫ్ట్ లలో కూడా మహిళలచే పనిచేయించుకొనేవిధంగా తీర్మానం చేయడం ఛిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే అసంఘటీత రంగంలో పనిచేసే కార్మికులకు నిర్ధిష్ట పని గంటలు, కనీస వేతనాలు అమలు కాక, కార్మికులపై వేధింపులు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి వర్గ నిర్ణయాలు కార్మికులకు మరింత నష్టం అన్నారు. కనీస వేతనం26 వేలు ఇవ్వాలని, పంచాయతీ కార్మికులకు రాష్ట ప్రభుత్వమే మున్సిపాలిటీలలో ఇచ్చిన విధంగా జీతాలు ఇవ్వాలి అని, స్కీం వర్కర్ లని రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని పెన్షన్, ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పోరాటం ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాయటం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు బి.బ్రహ్మయ్య, ఎం. అయ్యప్ప రెడ్డి, పంచాయతీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, కృష్ణ, కృపమ్మ, చందు, శోభన్ బాబు, అంగనవాడి నాయకులు ఏ. బ్యులా, పి. ప్రమీల, డీ. బుల్లమ్మాయి, విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్టా సౌభాగ్యం, ఐఎఫ్టీయు న్యూ నాయకులు పి. భూషణం బాబు, వార్త కోట సుబ్బారావు, ఎల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

### విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 9**

రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క రైతు నాణ్యమైన విత్తనాలను ఎంచుకుని ఆ విత్తనాలను శుద్ధి చేసి విత్తుకోవాలని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ) ఏ.లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు రైతు సేవా కేంద్రం లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేపల్లె ఏడీఏ లక్ష్మి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా నాణ్యమైన విత్తనాలను సిద్ధం చేసి ఆ విత్తనాలను విత్తన శుద్ధి చేసి చేలో వేదపెట్టాలని ఆమె తెలిపారు. అనంతరం సస్యరక్షణ చర్యలు చేపట్టి కలుపు లేకుండా చూడాలని తెలిపారు. బాపట్ల ఏరువాక కేంద్రం డాక్టర్ ఎం ఉష మాట్లాడుతూ విత్తనాలను శుద్ధి చేసి చేలో వేద పెట్టిన అనంతరం కలుపు రాకుండా కలుపు నివారణ మందులను రెండు మూడు రోజుల్లోపు పిచికారి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు కవులు రైతు కార్డులు అందించారు. నూతన వరి వంగడాలైన వరి విత్తనాల కిట్లను అందించారు. అనంతరం విత్తన శుద్ధి చేసే ప్రక్రియలను రైతులకు తెలిపారు. బాపట,మండల వీఏఏలు కారంకి లక్ష్మీ ప్రసన్న,అఖిల మరియు పలువురు రైతులు కుంచే వెంకటేశ్వరరావు, ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,కుక్కల వెంకటేశ్వరరావు, రావూరి రామయ్య,జవ్వాది పోతురాజు, సోమరవుతు సుబ్బారావు తదితర రైతులు పాల్గొన్నారు.

## గుట్కా కైని విక్రయిస్తే కఠిన చర్యలు

### మండల కేంద్రంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించిన ఎస్ఐ ప్రవీణ్





**బెల్లంకొండ జులై 9 10 పెన్ పవర్**

బెల్లంకొండ మండల కేంద్రంలో కైని గుట్కా విక్రయిస్తున్న వివిధ దుకాణాల్లో ఎస్ఐ ప్రవీణ్ అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు మండలంలో ఎవరైనా సరే కైని గుట్కా గంజాయి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు అనంతరం వివిధ దుకాణాల్లో తనిఖీ నిర్వహించి వారికి గుట్కా కైనా విక్రమ్ రాదని ఎస్ఐ తెలిపారు

## పంచాయితీ పురోగతి 2.0





**పెన్ పవర్ కారంపూడి జూలై 9**

శ్రీయుత కమిషనర్ పంచాయతీరాజ్ ట్రైనింగ్ వారి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో స్థానిక స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సా దించిన పురోగతిని అంచనా వేసేందుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ " పంచాయితీ పురోగతి సూచిక2.0 పై మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఏఎన్ఎం లకు మండల పరిషత్ కార్యాలయము నందు రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంటా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పురోగతి సూచికలో 9 ముఖ్యమైన అంశాలైన పేదరికం లేని, మెరుగైన జీవనోపాదులు కలిగిన పంచాయతీ, ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ, బాలికా స్నేహపూర్వక పంచాయతీ, నీరు సమృద్ధి గల పంచాయతీ, పచ్చదనం పరిశుభ్రత కలిగిన పంచాయతీ, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కలిగిన పంచాయతీ, సామాజిక న్యాయం భద్రత కలిగిన పంచాయతీ, సుపరిపాలన కలిగిన పంచాయతీ, మహిళా స్నేహపూర్వక పంచాయతీ అనే అంశాలపై అధికారులు సిబ్బంది చర్చించి పంచాయతీల పురోభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా తహసిల్దార్ శ్రీనివాస్ నాయక్ ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి కసిన్యానాయక్, సి హెచ్ ఓ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారి పోట్ల నరసింహారావు, వెలుగు ఏపీఎం నరసింహారెడ్డి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, మలేరియా సూపర్వైజర్ లాలూ నాయక్, కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది హాజరైనారు.

## విత్తన దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు



**పెన్ పవర్ కారంపూడి జులై 9**

కారంపూడి పట్టణం లోని విత్తనాల షాపులపై స్థానిక వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు లో కలిసి విజిలెన్స్ సీఐ పి. శివాజీ, విజిలెన్స్ వ్యవసాయ అధికారి సిహెచ్. ఆదినారాయణ పలు విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలు, కొనుగోలు అమ్మకాల లావాదేవిలకు సంభందించిన బిల్లులు, భౌతిక నిల్వలు మొదలగు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. ఇందులో భాగంగా రెండు షాపులలో ఖాతిక నిల్వలకు మరియు స్టాకు రిజిష్టర్లలో చూపిన స్టాకు బాలన్సుకు వ్యత్యాసం ఉన్న కారణంగా రూ. 1,54,770 లక్షల మిర్చి విత్తనాలను అమ్మకాలను అధికారులు నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారులు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మనట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు.

